వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

- 15 రోజుల్లో 121 మంది ఆకతాయిలు అదుపులోకి
- షీటీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్

కొత్తపేట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): వేధింపులకు గురయ్యే మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ మహిళా రక్షణ విభాగం, షీటీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్ సూచించారు. గత నెల 16వ తేదీ నుంచి 29వ తేదీ వరకు అందిన 130 ఫిర్యాదుల ఆధారంగా రాచకొండ పరిధిలోని ఆయా షీటీమ్స్ రంగంలోకి దిగి 121మంది ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నాయన్నారు. ఎల్‌బీనగర్ సీపీ క్యాంపు కార్యాలయంవద్ద షీటీమ్స్ కార్యాలయంలో గురువారం ఆకతాయిలకు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో నిపుణులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఏసీపీ వెంకటేశం, అడ్మిన్ ఎస్ఐ రాజు, కౌన్సెలింగ్ నిపుణులు నిందితులతో, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆకతాయిల్లో 64మంది మేజర్లు, 57మంది మైనర్లు ఉన్నట్లు తెలిపారు. నిందితులపై 4 క్రిమినల్ కేసులు, 63 పెట్టీ కేసులు, 55 కౌన్సెలింగ్ కేసులు నమోదయ్యాయని వివరించారు. బాధిత మహిళలకు మేమున్నామన్న భరోసానిస్తున్న షీటీమ్స్‌ను రాచకొండ సీపీ తరుణ్‌జోషి అభినందించారు.

మెట్రోరైళ్లలో డెకాయ్ ఆపరేషన్స్

రాచకొండ షీటీంలు మెట్రోరైళ్లలో డెకాయ్ ఆపరేషన్ ద్వారా ఏడుగురు ఆకతాయిలను పట్టుకుని, ఫైన్ కట్టించారు. అలాగే, యంజాల్‌లో ఉండే గృహిణితో స్నేహంగా ఉంటూ భర్త ఇంట్లో లేని సమయంలో అసభ్యకరంగా ప్రవర్తించాడో వ్యక్తి. అతడి బెదిరింపులు తట్టుకోలేక బాధితురాలు ఇబ్రహీంపట్నం షీ టీంస్‌ను ఆశ్రయించింది. షీటీమ్స్ రంగంలోకి దిగి నిందితుడిని ఆదిభట్ల పోలీసులకు అప్పగించగా జైలు శిక్ష పడింది.

ఈ నంబర్లకు కాల్ చేయండి..

బాధిత మహిళలు 87126 62111 (షీటీమ్ వాట్సాప్) నంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. 87126 62598 (భువనగిరి), 87126 62599 (చౌటుప్పల్), 87126 62600 (ఇబ్రహీంపట్నం), 87126 62601 (కుషాయిగుడ) 87126 62602 (ఎల్‌బీనగర్), 87126 62603 (మల్కాజిగిరి), 87126 62604 (వనస్థలిపురం) నంబర్ల ద్వారా షీటీమ్స్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

- టి.ఉషావిశ్వనాథ్, డీసీపీ, రాచకొండ విమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్

ఆశపెట్టి రూ.19.33 లక్షలు కొట్టేశారు

- పార్ట్‌టైం, లైక్ కొట్టడమే జాబ్ అంటూ మాయ

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా 61 ఏళ్లంటే రిటైర్మెంట్ వయసు. ఈ వయసులో కూడా పార్ట్‌టైం ఉద్యోగం చేసి సంపాదించి, కుటుంబానికి అండగా నిలవాలని ఓ వ్యక్తి భావించాడు. వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్(ఎక్స్), ఫేస్‌బుక్ రీల్స్‌లో వచ్చే పార్ట్ టైం ఉద్యోగాల ప్రకటనలు చూసి, పార్ట్‌టైం జాబ్ చేసే ఉద్దేశంతో వారిని సంప్రదించాడు. సైబర్ నేరగాళ్లు అతడిని టెలిగ్రామ్ టాస్క్ గ్రూప్ 123లో జాయిన్ చేశారు. ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో ఉన్న ప్రొడక్ట్స్‌ను లైక్ చేయడం, స్క్రీన్‌షాట్ తీసి పంపితే సైబర్ నేరగాళ్ల ఖాతాలో డబ్బులు జమచేసేవారు. ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే, పెట్టుబడితోపాటు వచ్చిన లాభం కూడా ఇస్తామని నమ్మించడంతో ఆ వ్యక్తి రూ.19.33లక్షలు వారి ఖాతాలో జమచేశాడు. మోసపోయానని గ్రహించి సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో ఉంది.

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు కిరణ్ మృతి

- ఆటోయూనియన్ నాయకుల నివాళి


కిరణ్ (ఫైల్)

రాంనగర్/జవహర్‌నగర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకుడు, ఐఎఫ్‌టీయూ ఆటో యూనియన్, ఆటో అండ్ మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ప్రగతిశీల ఆటో యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి వి.కిరణ్ అనారోగ్యంతో గురువారం 3.30గంటల సమయంలో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆయన కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కిరణ్ ఐఎఫ్‌టీయూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఆటో యూనియన్ నాయకుడుగా, తెలంగాణ ఉద్యమంలో కూడా ఆయన చురుకైన పాత్ర వహించారు. ఆ యన మృతి పట్ల ఐఎఫ్‌టీయూ హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎల్.పద్మ, వి.ప్రవీణ్‌లు సంతాపం ప్రకటించారు. కిరణ్ మృతి పట్ల సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా)గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎ.మల్లేష్ సంతాపం ప్రకటించారు. కిరణ్ అంత్యక్రియలు శుక్రవారం జవహర్ నగర్ సమీపంలోని అంబేద్కర్‌నగర్ శ్మశానవాటికలో జరుగుతాయని వెల్లడించారు.

బాధ్యతలను స్వీకరించిన ఫ్లో, వైఫ్లో చైర్‌పర్సన్లు



హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఫిక్కీలేడీస్ ఆర్గనైజేషన్ (ఫ్లో), యంగ్ ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (వైఫ్లో)ల చైర్‌పర్సన్లు గురువారం బాధ్యతలను స్వీకరించారు. నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఫ్లో 23వ చైర్‌పర్సన్‌గా ప్రియా గజ్దార్, 19వ వైఫ్లో చైర్‌పర్సన్‌గా రిధి జైన్ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం 'ఫ్యూచర్ ఆఫ్ గ్లోబల్ ఉమెన్ లీడర్స్' అంశంపై జరిగిన సదస్సులో టీసీఎస్ లీడర్‌షిప్ బోర్డ్ మెంబర్ ఫర్హానా హక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక స్వాతంత్ర్యం కోసం మహిళలు పనిచేయాల్సి ఉందన్నారు. ఇబ్బందుల్లో ఉన్న మహిళలకు సహాయం చేయాలని ఉద్బోధించారు.

శాస్త్ర సాంకేతిక పరిశోధనలో ఐఐటీల ముందంజ

- ఘనంగా హైదరాబాద్ ఐఐటీ వ్యవస్థాపక దినోత్సవం


మాట్లాడుతున్న ప్రొఫెసర్ అభయ్ కరాండికర్

పటాన్‌చెరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): శాస్త్ర సాంకేతిక పరిశోధనా పత్రాల ను ప్రచురించడంలో మన దేశం ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక శాఖ సెక్రెటరీ ప్రొఫెసర్ అభయ్ కరాండికర్ అన్నారు. హైదరాబాద్ ఐఐటీ 16వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం సంగారెడ్డి జిల్లా కంది ఐఐటీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మట్లాడారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచ శ్రేణి నాణ్యమైన బోధన చేయడమే కాకుండా విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం పెంచడమే ఐఐటీల లక్ష్యమన్నారు. అద్భుతమైన సవాళ్లకు సమాధానాలు చెబుతున్న అంకుర (స్టార్టప్) పరిశోధనా సంస్థలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఐఐటీ హైదరాబాద్ బోర్డు చైర్మన్ బీవీ.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త తరం ఐఐటీగా ఆధునిక శాస్త్ర సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనే పరిశోధనలను చేయడంలో ముందంజలో ఉన్నామన్నారు. ఐఐటీ హెచ్ డైరెక్టర్ డాక్టర్ బీఎస్.మూర్తి మాట్లాడుతూ ఐఐటీహెచ్ కేవలం సాంకేతిక పట్టభద్రులను ఉత్పత్తి చేయమే కాకుండా పరిశోధకులను తయారు చేయడంపై దృష్టి కేంద్రీకరించామన్నారు. ఈసందర్భంగా అకాడమిక్స్ డీన్ ప్రొఫెసర్ భరత్‌భూషన్‌పానిగ్రాహి, ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ వి.కాంచన, అడ్మిన్ డీన్ రంజిత్‌రామదురై, ఏసీఆర్ అడ్మిన్ డాక్టర్ ముద్రికాఖండేల్వాల్, ఎస్ఆర్‌సీ డీన్ ప్రొఫెసర్ చంద్రశేఖర్‌శర్మకు ఎక్సలెన్సీ అవార్డులను అందజేశారు.

నాలుగేళ్ల బాలుడిని ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని మహిళ


యశ్వంత్‌రెడ్డి

గాజులరామారం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రిలో నాలుగేళ్ల బాలుడిని గుర్తు తెలియని మహిళ ఎత్తుకెళ్లింది. సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. సూరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాజులరామారం, ఓక్షిత ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉండే రాజశేఖర్‌రెడ్డి, సుజాత దంపతుల కుమారుడు యశ్వంత్‌రెడ్డి(4)తో కలిసి సూరారం మల్లారెడ్డి ఆస్పత్రికి గురువారం ఉదయం సుజాత వైద్య పరీక్షలు కోసం వచ్చారు. అయితే సుజాత, రాజశేఖర్‌రెడ్డి డాక్టర్ వద్దకు వెళ్లారు. ఆస్పత్రికి పిల్లలతో వచ్చిన గుర్తు తెలియని మహిళ బాబును తాను చూస్తానని, ఫోన్ బాబుకు ఇచ్చి వెళ్లమని రాజశేఖర్‌రెడ్డికి చెప్పింది. దీంతో సుజాత, రాజశేఖర్‌రెడ్డి బాలుడిని సదరు మహిళ వద్ద వదిలి డాక్టర్ వద్దకు వెళ్లారు. వారు బయటకు వచ్చి చూసేసరికి బాబు, గుర్తు తెలియని మహిళ కనిపించలేదు. ఆస్పత్రిలో ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో రాజశేఖర్‌రెడ్డి, సుజాత దంపతులు సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కవిత అరెస్ట్ అక్రమం


సమావేశంలో యునైటెడ్ ఫూలే ఫ్రంట్ నాయకులు

పంజాగుట్ట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ మద్యం కుంభకోణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అక్రమంగా అరెస్టు చేసిందని, ఇందులో రాజకీయ ప్రమేయం తప్ప మరేమీ లేదని యునైటెడ్ ఫూలే ఫ్రంట్ నాయకులు ఆరోపించారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచంద్ర రావు, కో-కన్వీనర్ తాడూరి శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎల్లాల దత్తాత్రేయ, తదితరులతో కలిసి మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్‌ను మానసికంగా ఇబ్బందులు పెట్టి రాజకీయంగా లబ్ధిపొందాలనే బీజేపీ కుట్ర చేస్తున్నదని అన్నారు. సీబీఐ, ఈడీ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలకు జేబు సంస్థలుగా మారాయని ఆరోపించారు. పథకం ప్రకారమే అరెస్టు చేశారని అన్నారు.

రాష్ట్రానికి మొదట ఈడీ వస్తుంది, తర్వాత మోదీ వస్తారని, కవిత అరెస్టు విషయంలో ఈడీ, మోదీ ఒకేసారి నగరానికి వచ్చారన్నారు. ఒక పథకం ప్రకారమే అరెస్టు చేయడానికి వచ్చారని, వారు ముందే తిరుగు ప్రయాణం విమాన టికెట్లు కూడా బుక్ చేసుకున్నారన్నారు. అసలు ఎఫ్ఐఆర్‌లో కవిత పేరు ఉందా అని ప్రశ్నించారు. ఆమెను సాక్షిగా పరిగణించాలే కానీ ముద్దాయిగా కాదన్నారు. ఫలానా పార్టీ వారు కేసుల్లో ఉన్నారు, వారిని అరెస్టు చేస్తారని బీజేపీ నాయకులు ఎలా ప్రకటించగలుగుతున్నారన్నారని ప్రశ్నించారు. మోదీ, సీఎం రేవంత్ రెడ్డి కుట్ర ఉంది. ఆమెను వెంటనే విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఫ్రంట్ నాయకులు ముప్పు భిక్షపతి,ఎ. హరి, నాగేందర్, గీత, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో కష్టపడిన వారికి సముచిత స్థానం


టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అజారుద్దీన్‌ను కలిసిన ఎర్రగడ్డకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఎర్రగడ్డ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌లో కష్టపడి పని చేసిన వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తున్నదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. ఈమధ్య కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు ఎర్రగడ్డకు చెందిన నాయకులు గురువారం మహమ్మద్ అజారుద్దీన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీని వీడిన దివంగత నేత పి.జనార్దన్ రెడ్డి అనుచరులు ప్రస్తుతం సొంత గూటికి చేరుతున్నారని అన్నారు. అందరం కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేద్దామని అన్నారు. మొహమ్మద్ అజారుద్దీన్‌ను కలిసిన వారిలో నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ మొహసిన్ ఖురేషి, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు దూడల రవి గౌడ్, నాయకులు ఎర్ర కృష్ణ కుమార్, పోతురాజు నర్సింగ్ రావు, మొహమ్మద్ సర్దార్, గంటా మల్లేష్, పేగడ ఆకాష్, బి.సురేష్, హరికృష్ణ, భిక్షపతి, కాంబ్లీ దీపక్, శివకుమార్, కాంబ్లీ కుమార్ తదితరులు ఉన్నారు.


గ్రాడ్యుయేషన్ డేలో పట్టాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

బచ్‌పన్ పాఠశాలలో సందడి చేసిన చిన్నారులు

అమీర్‌పేట, మార్చి 17(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి విలేజ్ రామయ్యనగర్‌లో బచ్‌పన్ ఏ.ఎచ్.పీ.ఎస్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విభానికి చెందిన యూకేజీ చిన్నారులకు గ్రాడ్యూయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్స్ విద్యార్థులను ఒకటో తరగతికి ప్రమోట్ చేస్తూ సర్టిఫికెట్లు అందజేశారు. వేదికపై ఐ యామ్ గ్రాడ్యూయేట్ అంటూ విద్యార్థులు సందడి చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ అల్లూరి లక్ష్మి మాట్లాడుతూ.. తమ కలలను విశ్వసించే భవిష్యత్ ఇది అని, గ్రాడ్యుయేషన్ అంతం కాదన్నారు. ప్రత్యేక విభాగం ఎల్‌కేజీలోని చిన్నారులను వారు విజయాన్ని జరుపుకోవడానికి గ్రాడ్యుయేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి శ్రీదేవితో పాటు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

భారత ప్రజాస్వామ్యంపై బీజేపీ దాడి: కాంగ్రెస్

హైదరాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): భారత ప్రజాస్వామ్యంపై బీజేపీ దాడులకు పాల్పడుతోందని మహిళా కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా కుంగదీయడానికి ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదితి స్వప్న, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలు పుస్తకాల కవిత తదితరులు విలేకరులతో మాట్లాడారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రకు ప్రజల నుంచి వచ్చిన విశేషస్పందనను చూసి ఓర్వలేక బీజేపీ కుట్రలకు తెరలేపిందని మండిపడ్డారు. పార్టీకి ప్రజల నుంచి వచ్చిన విరాళాల ఖాతాను స్తంభింపజేస్తోన్నదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు డబ్బు, వనరుల కొరతను సృష్టించి కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేయకుండా బీజేపీ రచ్చ చేస్తున్నదని ఆరోపించారు. బీజేపీకి దమ్ముంటే ఎన్నికల్లో నిలబడి సత్తా చాటుకోవాలని, ఇలాంటి చౌకబారు వ్యవహారం చేయకూడదని హితవు పలికారు. బీజేపీ ఎన్ని అరాచకాలు సృష్టించినా కాంగ్రెస్ విజయం తథ్యమని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు. రానున్న లోకసభ ఎన్నికల్లో ప్రజలే బీజేపీకి బుద్ధి చెబుతారన్నారు. గాంధీభవన్ ఎదుట మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

వైభవంగా స్నపన తిరుమంజనం


అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాపరెడ్డి దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు, దేవతామూర్తులకు పూజలు చేస్తున్న అర్చకులు

బంజారహిల్స్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): అపోలో ఆస్పత్రి ప్రాంగణంలోని శ్రీనివాసుడి స్నపన తిరుమంజనం, వేంకటేశ్వర స్వామి 3వ పుష్కర 36వ వార్షిక మహోత్సవ పూజలు ఘనంగా జరిగాయి. పద్మ విభూషన్, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాపరెడ్డి దంపతులు ప్రత్యేక పర్యవేక్షణలో హోమం, తిరువీధి, స్వామి వారికి అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అపోలో గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. భాగవత అపర అవతారం సమతామూర్తి స్ఫూర్తి ప్రధాత త్రిదండ శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ప్రత్యేక పర్యవేక్షణలో ఆనంద వల్లి సమేత వేంకటేశ్వర స్వామివారి తిరు కల్యాణ మహోత్సవం శుక్రవారం ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్టు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

సమ్మె విరమించిన స్టోన్ క్రషర్స్ అసోసియేషన్


సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ నేతలు

బంజారహిల్స్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): తమ న్యాయమైన సమస్యలను పరిష్కారించాలని ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న స్టోన్ క్రషర్స్ అసోషియేషన్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీతో సమ్మె విరమించినట్టు అధ్యక్షుడు కమలారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. గురువారం బంజారహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సమస్యల పరిష్కారానికి కొంత సమయం కావాలని, పార్లమెంట్ ఎన్నికల అనంతర సమస్యలపై సమగ్రంగా చర్చించి పరిష్కారిస్తామని మంత్రి హామీ ఇవ్వడంతో సమ్మె విరమించినట్టు వారు తెలిపారు. సమావేశంలో అసోషియేషన్ ప్రతినిధులు నందిరెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, వీరారెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.


నాయీ బ్రాహ్మణులకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రుణాలు, సెలూన్లకు ఉచిత విద్యుత్ సదుపాయం, ఖైరతాబాద్‌లో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయించాలని కోరుతూ ఖైరతాబాద్ నాయీ బ్రాహ్మణుల సంఘం ప్రతినిధులు గురువారం ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను కలిశారు. సత్యనారాయణ, రతన్, శేఖర్, అంజయ్య తదితరులు ఉన్నారు. - ఖైరతాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి)

ఇంగ్లిష్ టాలెంట్ పరీక్షకు అనూహ్య స్పందన


పోటీ పరీక్షలో నగదు బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో ఐఐఎంసీ ప్రిన్సిపల్ రఘువీర్

ఖైరతాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో అంగ్ల భాషపై పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను అంచనా వేసేందుకుగాను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్(ఐఐఎంసీ)లో జరిగిన ఇంగ్లిష్ టాలెంట్ పరీక్షకు మంచి స్పందన లభించింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 కళాశాలల నుంచి 590 మంది అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇందులో పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు. ప్లానెట్ ఫైనాన్స్ బిజినెస్ స్కూల్, ఐఎంఎస్ లెర్నింగ్ రిసోర్స్‌ల సంయుక్త సహకారంతో జరిగిన ఈ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులను, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇందులో కళాశాల ప్రిన్సిపల్ కూర రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకులు వి.నవీన్‌యాదవ్ తదితరులు - యుసుఫ్‌గూడ, మార్చి 21(ఆంధ్రజ్యోతి)

నిర్మాణ వ్యర్థాలను బహిరంగంగా వేస్తే జరిమానా


డీసీలు, ఏసీపీలతో సమావేశమైన జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖాడే

ఖైరతాబాద్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): నిర్మాణ వ్యర్థాలను ఫుట్‌పాత్‌లపై, రోడ్డు పక్కల జారవిడుస్తే జరిమానాలు విధించాలని జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖాడే అన్నారు. గురువారం సర్కిళ్ల ఉప కమిషనర్లు, వైద్యాధికారులు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, సెక్షన్ అధికారులతో జోనల్ కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జీహెచ్ఎంసీ అందుబాటులోకి తెచ్చిన డోర్ టు డోర్ సీ అండ్ డీ వేస్ట్ కలెక్షన్ విషయమై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రెండు టన్నుల వ్యర్థాలకు రూ.850.4 టన్నుల వ్యర్థాల లోడ్‌కు రూ.1701, 25 టన్నుల వ్యర్థాల లోడ్‌కు రూ.10,631 ఫీజు చెల్లించి వ్యర్థాలను తరలించే విషయమై అందరికీ తెలియజేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఇందులో 5 సర్కిళ్ల అధికారులు పాల్గొన్నారు.


తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి అభినందనలు తెలుపుతున్న రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సర్దార్ - ఎర్రగడ్డ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి)

బొటానికల్ గార్డెన్‌లో ప్రపంచ అటవీ దినోత్సవం

గచ్చిబౌలి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి బొటానికల్ గార్డెన్‌లో ప్రపంచ అటవీ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. గార్డెన్ వాకర్స్ అసోసియేషన్, రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారి కృష్ణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతాలు జంతువులు, పక్షులకు అవాసాలుగా మారుతున్నాయని, వాటికి ప్రస్తు త వేసవిలో నీరు దొరకని పరిస్థితులు ఉన్నాయన్నారు. పక్షులు, జంతువులకు దప్పిక నుంచి కాపాడేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అందుకోసం బొ టానికల్ గార్డెన్‌లో ఆయా ప్రాంతాల్లో జంతువులు, పక్షులకు నీరు అందుబాటులో ఉంచామని, వాటిలో ప్రతి రోజు నీళ్లమార్చి నింపడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పిచ్చుకల దాహార్తిని తీర్చేందుకు చెట్ల కొమ్మలకు మట్టిపాత్రలు ఏర్పాటు చేసి వాటిలో నీరు పోస్తున్నామని తెలిపారు. అడవులను రక్షించుకునే బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై నిబద్ధతతో ఉన్నాం


డీజేహెచ్ఎస్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించిన మంత్రి

హైదరాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిబద్ధతతో ఉన్నదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే ఇందుకు సంబంధించిన కార్యాచరణను వేగవంతం చేస్తామని హామీనిచ్చారు. గురువారం బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలోని ఆయన క్వార్టర్స్‌లో డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ (డీజేహెచ్ఎస్) వెబ్‌సైట్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం సొసైటీ ప్రతినిధులు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందించాలని కోరుతూ వినతిపత్రాన్ని ఇచ్చారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గతంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందించిందని, ఇపుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే స్థలాలు ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మంత్రిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బొల్లోజు రవి, ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, కోశాధికారి అయ్యప్ప, డైరక్టర్లు ప్రతాప్‌రెడ్డి, స్వామిరెడ్డి, సభ్యులు శ్రావణి, సురేష్‌బాబు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురి అదృశ్యం

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు అదృశ్యమయ్యారు. రహ్మాత్‌నగర్‌లో ధన్‌రాజ్, ఓ మహిళ, ఓంజెండా కాలనీలో యువతి అదృశ్యమయ్యారు. పోలీసులు కేసులు దర్యాప్తు చేస్తున్నారు.

యూసుఫ్‌గూడ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): స్నేహితుడి వద్దకు వెళ్లొస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన యువకుడు తిరిగి రాలేదు. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రహ్మాత్‌నగర్‌లో నివాసముండే కందుకూరి ప్రసాద్ వాచ్‌మన్. అతడి కుమారుడు ధన్‌రాజ్‌కు సంవత్సరం క్రితం ఉద్యోగం పోవడంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ నెల 17వ తన స్నేహితుడి వద్దకు వెళ్లొస్తానని డబ్బులు తీసుకుని వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాన్ షాప్‌కు వెళ్లి..

యూసుఫ్‌గూడ: పాన్ షాప్‌నకు వెళ్లిన మహిళ అదృశ్యమైంది. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రహ్మాత్‌నగర్‌లో నివాసముండే జి.రేణుక ప్రైవేట్ ఉద్యోగి. ఆమె తల్లి ఎస్.లక్ష్మమ్మ అప్పుడప్పుడు పాన్ షాపునకు వెళ్లి తిరిగి వచ్చేది కాదు. తెలిసిన వారు చూసి ఆమెను ఇంటి వద్దకు తీసుకొచ్చేవారు. అదేవిధంగా ఈనెల 20వ తేదీ పాన్‌మసాలా కొనుక్కునేందుకు పాన్‌షాప్‌నకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో రేణుక మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఓంజెండా కాలనీ లోయువతి..

గాజులరామారం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైంది. సూరారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సూరారం ఓంజెండా కాలనీలో నివాసం ఉండే మనోజ్ కుమార్తె(16) ఇళ్లలో పని చేస్తుంది. ఈనెల 20న అదే కాలనీలో ఉండే పెద్ద నాన్న ఇంటికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబీకులు బంధువులు, చుట్టుపక్కల ఇళ్లల్లో వెతికారు. ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో రాజస్థాన్‌కు చెందిన బన్సీలాల్ అలియాస్ రాహుల్‌పై అనుమానం ఉన్నట్లు మనోజ్ సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఒంటరి మహిళ అనుమానాస్పద మృతి

బోరబండ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): బోరబండ సైట్-1లో నివాసముంటున్న ఒంటరి మహిళ(60) గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బోరబండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వసుంధరా దేవి అనే మహిళ సైట్-1లో ఉంటున్నది. గురువారం అనుమానాస్పద స్థితిలో ఆమె మృతి చెందడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి ఎదుట పార్కింగ్ చేసిన బైక్ చోరీ

యూసుఫ్‌గూడ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఇంటి ఎదుట పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనం చోరీ అయింది. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యాదగిరినగర్‌లో నివాసముండే జి.హరిగంగ ప్రసాద్ క్యాటరింగ్ చేస్తుంటాడు. ఈనెల 19న రాత్రి తన ద్విచక్రవాహనం ఇంటి ఎదుట పార్కింగ్ చేశాడు. ఉదయం చూస్తే ద్విచక్రవాహనం కనిపించలేదు. అతను మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేసిన 8 ద్విచక్ర వాహనాలు

శబ్ద కాలుష్యానికి కారణమైన ద్విచక్ర వాహనాలు సీజ్

బోయినపల్లి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): శబ్దం చేస్తూ తోటి వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్న ద్విచక్ర వాహనదారులపై తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయినపల్లి మార్కెట్, తిరుమలగిరి చౌరస్తా, పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు ఆధ్వర్యంలో ఎస్‌ఐ శ్రీకాంత్ బృందం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. విపరీతమైన శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్న బులెట్ వాహనాలతో పాటు సైలెన్సర్లు మార్చుకుని శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్న పలు వాహనాలపై చలాన్‌లు వేసి వాటి సైలెన్సర్లను తొలగించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మధుబాబు మాట్లాడుతూ 8 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాహనాలకు ఉన్న సైలెన్సర్లను తొలగించామన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్లను తప్పనిసరిగా ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు.



బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు
వినతిపత్రం అందజేస్తున్న బీసీ విద్యార్థి సంఘం ప్రతినిధులు

గౌడ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

తార్నాక, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ సామాజికవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా గౌడ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామిగౌడ్ గురువారం బీసీ విద్యార్థి సంఘం ప్రతినిధులతో కలిసి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్ట పవన్, రాజశేఖర్, బద్రి, సంతోష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మహిళలు అదృశ్యం



ఎం.అనుషా

బౌద్ధనగర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): భర్తలతో గొడవలు పడిన ఇద్దరు మహిళలు అదృశ్యమైన సంఘటన వారాసిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం... రాంనగర్ వైఎస్సార్ పార్క్ వద్ద నివశించే ఆటోడ్రైవర్ ఎం.వినీత్, అనుషా(25)లు భార్యాభర్తలు. ఈ నెల 19వ తేదీన అనుషా భర్తతో గొడవపడి ఉదయం 10 గంటలకు తన తల్లిగారింటికి నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల వెళ్తున్నానని చెప్పి వెళ్లిపోయింది. తర్వాత అనుషా ఫోన్ స్విచ్ఛాఫ్ రావటంతో లింగాలతో పాటు పలుచోట్ల గాలించిన ఫలితం లేదు. దీంతో తనభార్య కనిపించటం లేదని భర్త వినీత్ గురువారం వారాసిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో...



మమత

బౌద్ధనగర్ అంబర్‌నగర్‌కు చెందిన సి.శశికాంత్, మమత(33) భార్యాభర్తలు, వీరికి పద్నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలున్నారు. మమత నల్లకుంట శివంరోడ్డులోని ఓ పిజ్జాహట్‌లో టీమ్ మెంబర్‌గా పనిచేస్తుంది. ఈ నెల 20వ తేదీ రాత్రి భార్యాభర్తలిద్దరు గొడవ పడ్డారు. 21వ తేదీ ఉదయం 7:45 నిమిషాలకు మమత డ్యూటీకి వెళ్లకుండా, డ్యూటీ డ్రెస్, బూట్లను ఇంట్లో వదిలి వెళ్లిపోయింది. ఫోన్ స్విచ్ఛాఫ్ రావటంతో పలుచోట్ల గాలించిన ఫలితం లేదు. దీంతో తన భార్య మమత కనిపించటం లేదని భర్త శశికాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడికి ఆశపెట్టి రూ.19.33 లక్షలు కాజేసి...

● పార్ట్‌టైం, లైక్ కొట్టడమే పనంటూ టోకరా

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా 61 ఏళ్లంటే రిటైర్మెంట్ వయసు. ఈ వయసులో కూడా పార్ట్‌టైం ఉద్యోగం చేసి సంపాదించి, కుటుంబానికి అండగా నిలవాలని ఓ వ్యక్తి భావించాడు. వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్(ఎక్స్), ఫేస్‌బుక్ రీల్స్‌లో వచ్చే పార్ట్ టైం ఉద్యోగాల ప్రకటనలు చూసి, పార్ట్‌టైం జాబ్ చేసే ఉద్దేశంతో వారిని సంప్రదించాడు. సైబర్ నేరగాళ్లు అతడిని టెలిగ్రామ్ టాస్క్ గ్రూప్ 123లో జాయిన్ చేశారు. ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో ఉన్న ప్రొడక్ట్‌ను లైక్ చేయడం, స్క్రీన్‌షాట్ తీసి పంపితే సైబర్ నేరగాళ్లు ఖాతాలో డబ్బులు జమచేసేవారు. ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెడితే, పెట్టుబడితోపాటు వచ్చిన లాభం కూడా ఇస్తామని నమ్మించడంతో ఆ వ్యక్తి రూ.19.33 లక్షలు వారి ఖాతాలో జమచేశాడు. తర్వాత మోసపోయానని గ్రహించి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తులో ఉంది.

ఇద్దరి అదృశ్యం

యూసుఫ్‌గూడ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): స్నేహితుడి వద్దకు వెళ్తొస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన యువకుడు తిరిగి రాలేదు. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రహ్మత్‌నగర్‌లో నివాసముండే కందుకూరి ప్రసాద్ వాచ్‌మన్. అతడి కుమారుడు ధన్‌రాజ్‌కు సంవత్సరం క్రితం ఉద్యోగం పోవడంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ నెల 17వ తన స్నేహితుడి వద్దకు వెళ్తొస్తానని డబ్బులు తీసుకుని వెళ్లాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాన్ షాప్‌నకు వెళ్లి..

యూసుఫ్‌గూడ: పాన్ షాప్‌నకు వెళ్లిన మహిళ అదృశ్యమైంది. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రహ్మత్‌నగర్‌లో నివాసముండే జి.రేణుక ప్రైవేట్ ఉద్యోగి. ఆమె తల్లి ఎస్.లక్ష్మమ్మ అప్పుడప్పుడు పాన్ షాపు నకు వెళ్లి తిరిగి వచ్చేది కాదు. తెలిసి న వారు చూసి ఆమెను ఇంటి వద్దకు తీసుకొచ్చేవారు. అదేవిధంగా ఈనెల 20వ తేదీ పాన్‌మసాలా కొనుక్కునేందుకు పాన్‌షాప్‌నకు వెళ్లి తిరిగి రాలే దు. దీంతో రేణుక మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఒంటరి మహిళ అనుమానాస్పద మృతి

బోరబండ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): బోరబండ సైట్-1లో నివాస ముంటున్న ఒంటరి మహిళ(60) గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బోరబండ పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం.. వసుంధరా దేవి అనే మహిళ సైట్-1లో ఉంటున్నది. గురువారం అనుమానాస్పద స్థితిలో ఆమె మృతి చెందడంతో స్థానికులు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అల్మారాలో బంగారం మాయం

యూసుఫ్‌గూడ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): అల్మారాలో ఉంచిన బంగారు ఉంగరాలు మాయమయ్యాయి. మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్‌లో నివాసం ఉండే పి.శశిరేఖ హౌస్ కీపింగ్ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నది. ఈనెల 17న గదిలోని అల్మారాలో రెండు బంగారు ఉంగరాలను దాచింది. తాను బయటకు వెళ్లొచ్చేలోగా ఉంగరాలు కనిపించలేదు. మల్లీశ్వరి, దయానంద్ అనే వ్యక్తులపై అనుమానం ఉన్నట్టు పోలీసులకు ఫిర్యాదులో పేర్కొంది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి ఎదుట పార్కింగ్ చేసిన బైక్ చోరీ

యూసుఫ్‌గూడ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఇంటి ఎదుట పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనం చోరీ అయింది. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని యాదగిరినగర్‌లో నివాసముండే హరిగంగ ప్రసాద్ క్యాటరింగ్ చేస్తుంటాడు. ఈ నెల 19న రాత్రి తన ద్విచక్రవాహనం ఇంటి ఎదుట పార్కింగ్ చేశాడు. ఉదయం చూస్తే ద్విచక్రవాహనం కనిపించలేదు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సికింద్రాబాద్‌లో కార్డన్ సర్చ్

● లాడ్జీలో తనిఖీలు..
● డొమెస్టిక్ సిలిండర్ల స్వాధీనం
● పోలీసుల అదుపులో రౌడీషీటర్లు



లాడ్జీలో రికార్డులను తనిఖీ చేస్తున్న పోలీసులు

అడ్డగుట్ట, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నార్త్‌జోన్ గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య నేతృత్వంలో గోపాలపురం పోలీసులు గురువారం రాత్రి సికింద్రాబాద్ రెజిమెంటల్‌బజారు పరిసర ప్రాంతాల్లో కార్డన్ సర్చ్ నిర్వహించారు. 7 గురు ఇన్‌స్పెక్టర్లు, 14 మంది ఎస్సైలు, 10 మంది ఏఎస్‌ఐలు, 10 మంది కానిస్టేబుళ్లు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ సుబయ్య మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తుండడంతో ఎక్కడైనా డబ్బు పంపిణీ జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో సికింద్రాబాద్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



రెజిమెంటల్‌బజారులో కార్డన్ సర్చ్ చేస్తున్న
ఏసీపీ సుబ్బయ్య, సీఐ అంజనేయులు, తదితరులు

పెట్రోలింగ్ చేస్తున్నామన్నారు. కార్డన్ సర్చ్‌లో లాడ్జీలు డార్మిటరీ లాడ్జీలు హోటళ్లు ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో తనిఖీలు చేశామన్నారు. ఈ కార్డన్ సర్చ్‌లో ఐదుగురు రౌడీ షీటర్లను అదుపులోకి తీసుకున్నామని మరో పది మంది అనుమానితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారిస్తామని ఆయన తెలిపారు. కొన్ని హోటళ్లలో డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. రెజిమెంటల్‌బజారులో కొన్ని లాడ్జీల యజమానులు పోలీసుల నిబంధనలు పాటించడంలేదని, అదే విధంగా లాడ్జీలకు వచ్చే వారి వివరాలు రికార్డు రాయడంలేదని లాడ్జీలకు నోటీసులు జారీ చేస్తున్నామని ఒక వేళ రికార్డులు రాయకుండా నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికల్లో డబ్బు పంపిణీపై ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు. ఈ కార్డన్ సర్చ్‌లో బైకు డాక్యుమెంట్లు లేని 25 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కార్డన్ సర్చ్‌లో గోపాలపురం సీఐ శ్రీకాంత్ రెడ్డి, తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ సీఐ అంబటి అంజనేయులు, డీఐ కౌశిక్ రెడ్డి, గోపాలపురం పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్సై రామకృష్ణ, సురేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థినికి గాయాలు

బోయినపల్లి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షలు రాసేందుకు వెళ్తున్న ఓ విద్యార్థినికి రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే... బోయినపల్లి జయనగర్‌లో నివాసం ఉంటున్న సత్యనారాయణ కుమార్తె సాయి మనోజ్ఞ గురువారం తండ్రికి జ్వరం రావడంతో పరీక్షకు ఆలస్యమవుతుందని యాక్టీవా స్కూటీ తీసుకుని పరీక్ష రాయడానికి జయనగర్‌లోని సెయింట్ పీటర్స్ గ్రామర్ స్కూల్ పరీక్షా కేంద్రానికి బయలుదేరింది. స్కూటీ అదుపుప్పి సాయిమనోజ్ఞ కిందపడిపోయింది. ఈ ఘటనలో తలకు గాయాలు కావడంతో స్థానికులు స్పందించి గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థిని ఆరోగ్యం బాగానే ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయని బోయినపల్లి పోలీసులు తెలిపారు. తాను కష్టపడి చదివినా పరీక్ష రాయలేకపోయానని సాయిమనోజ్ఞ మనోవేదనకు గురయింది.

బాధ్యతలు స్వీకరించిన ఫ్లో, వైఫ్లో చైర్‌పర్సన్లు

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఫిక్కీలేడీస్ ఆర్గనైజేషన్ (ఫ్లో), యంగ్ ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (వైఫ్లో)ల చైర్‌పర్సన్లు గురువారం బాధ్యతలను స్వీకరించారు. నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఫ్లో 23వ చైర్‌పర్సన్‌గా ప్రియా గజ్దార్, 19వ వైఫ్లో చైర్‌పర్సన్‌గా రిధి జైన్ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం 'ఫ్యూచర్ ఆఫ్ గ్లోబల్ ఉమెన్ లీడర్స్' అంశంపై జరిగిన సదస్సులో టీసీఎస్ లీడర్‌షిప్ బోర్డ్ మెంబర్ ఫర్హానా హక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక స్వాతంత్ర్యం కోసం మహిళలు పనిచేయాల్సి ఉందన్నారు. ఇబ్బందుల్లో ఉన్న మహిళలకు సహాయం చేయాలని ఉద్బోధించారు.

ఒంటరిగా వెళ్తున్న వారిని అడ్డగించి, బెదిరించి

● డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తి అరెస్టు, రిమాండ్

మారేడుపల్లి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని బెదిరించి డబ్బులు గూగుల్ పే చేయించుకున్న నిందితుడిని కార్ఖానా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నార్త్‌జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... ఓల్డ్‌బోయినపల్లి వైశ్యాబ్యాంక్ కాలనీకి చెందిన ఎనుక ఎజ్రా షారోన్ వినీత్ (25) హైటెక్ సిటీలో ఉద్యోగం చేసేవాడు. మద్యానికి బానిస కావడంతో ఉద్యోగం పోయింది. దాంతో డబ్బు సంపాదించేందుకు పథకం వేశాడు. నిర్మానుష్య ప్రాంతాల్లో రోడపై ఒంటరిగా బైక్‌పై వెళుతున్న వారిని టార్గెట్ చేస్తాడు. వారి బైకును ఢీ కొట్టి ప్రమాదానికి కారణం నువ్వే అంటూ వాగ్వాదానికి దిగుతాడు. తీవ్రగాయాలు అయ్యాయని వాహనదారులను భయపెట్టి అందినకాడికి వసూలు చేస్తున్నాడు. ఒకవేళ డబ్బులు ఇచ్చేందుకు నిరాకరిస్తే వారిపై దాడి చేసి, బలవంతంగా డబ్బులు గుంజుకుంటున్నాడు. ఇతడు బేగంపేట్ అల్వాల్ రాణిగంజ్ బోయిన్‌పల్లి, ప్యాట్నీ, తాడ్‌బండ్ తదితర ప్రాంతాల్లో ఇదే విధంగా బెదిరించి, డబ్బులు తీసుకున్నాడు. ఇదే తరహాలో బోయినపల్లి ప్రాంతంలో కూడా చేశాడు. బోయిన్‌పల్లికి చెందిన హరీష్ కుమార్ ఈనెల 16న రాత్రి 11 గంటల సమయంలో తన బైకుపై బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు నుంచి ఇంటికి వెళుతుండగా ఆ సమయంలో ఎదురుగా పల్సర్ బైకుపై వచ్చిన షారోన్ బైకును గుద్దాడు, నిర్లక్షంగా బండి నడిపావు అంటూ బండిని ఆపి గొడవ పెట్టాడు. హరీష్‌ను బెదిరించి డబ్బులు తీసుకొని, మరో రూ.16 వేలను గూగుల్ పే చేయించుకున్నాడు. దీంతో బాధితుడు వెంటనే కార్ఖాన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదుచేసుకున్న పోలీసులు వివిధ కోణంలో దర్యాప్తు ప్రారంభించి ఎట్టకేలకు నిందితుడు వినిత్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు.

గతంలో బేగంపేట్ అల్వాల్ రాణిగంజ్ బోయిన్‌పల్లి, ప్యాట్నీ, తాడ్‌బండ్ ఏరియాలో ఇదే తరహాలో బెదిరింపులకు పాల్పడ్డాడని విచారణలో వెల్లడైంది. నిందితుడి నుంచి సెల్‌ఫోన్, పల్సర్ బైకు, రూ.12 వేలు నగదు, కార్ఖానా పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులో రూ. 8 వేలు నగదును రికవరీ చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

బాస్కెట్‌బాల్ విజేత వైఎంసీఏ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): స్పోర్ట్స్ రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (స్వాట్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శామ్యూల్ వసంత కుమార్ స్మారక బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో సికింద్రాబాద్ వైఎంసీఏ జట్టు చక్కటి విజయం అందుకుంది. గురువారం సాయంత్రం జరిగిన మ్యాచ్‌లో వైఎంసీఏ 91-75 స్కోరుతో జీ9 జట్టును చిత్తు చేసింది. తొలి క్వార్టర్‌లో వెనుకంజలో నిలిచిన సికింద్రాబాద్ పుంజుకొని ద్వితీయార్ధానికి 47-42తో ముందంజ వేసింది. అదే ఊపులో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. వైఎంసీఏ జట్టులో వివేక్ (34), శామ్యూల్ (19), సుదర్శన్ (17) సత్తాచాటారు. శ్రవణ్ (22), సమీర్ (12), చంద్రశేఖర్ (11) జీ9 జట్టులో రాణించారు. వైఎంజీ 67-58తో డబ్ల్యూఈ3 జట్టుపై నెగ్గింది.



వైఎంసీఏ-జీ9 మధ్య మ్యాచ్

ఇంగ్లిష్ టాలెంట్ పరీక్షకు అనూహ్య స్పందన



పోటీ పరీక్షలో నగదు బహుమతులు గెలుచుకున్న
విద్యార్థులతో ఐఐఎంసీ ప్రిన్సిపల్ రఘువీర్

ఖైరతాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై పరిజ్ఞానాన్ని, నైపుణ్యాలను అంచనా వేసేందుకుగాను ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్(ఐఐఎంసీ)లో జరిగిన ఇంగ్లిష్ టాలెంట్ పరీక్షకు మంచి స్పందన లభించింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 కళాశాలల నుంచి 590 మంది అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఇందులో పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు. ప్లానెట్ ఫైనాన్స్ బిజినెస్ స్కూల్, ఐఎంఎస్ లెర్నింగ్ రిసోర్స్‌ల సంయుక్త సహకారంతో జరిగిన ఈ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులను, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఇందులో కళాశాల ప్రిన్సిపల్ కూర రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ వ్యర్థాలను బహిరంగంగా వేస్తే జరిమానా

ఖైరతాబాద్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): నిర్మాణ వ్యర్థాలను ఫుట్‌పాత్‌లపై, రోడ్డు పక్కల జారవిడుస్తే జరిమానాలు విధించాలని జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖాడే అన్నారు. గురువారం సర్కిళ్ల ఉప కమిషనర్లు, వైద్యాధికారులు, టౌన్‌ప్లానింగ్ అధికారులు, సెక్షన్ అధికారులతో జోనల్ కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జీహెచ్‌ఎంసీ అందుబాటులోకి తెచ్చిన డోర్ టు డోర్ సీ అండ్ డీ వేస్ట్ కలెక్షన్ విషయమై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.

రెండు టన్నుల వ్యర్థాలకు రూ. 850,4 టన్నుల వ్యర్థాల లోడ్‌కు రూ.1701, 25 ట న్నుల వ్యర్థాల లోడ్‌కు రూ.10,631 ఫీజు చెల్లించి వ్యర్థాలను తరలించే విషయమై అందరికీ తెలియజేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఇందు లో 5 సర్కిళ్ల అధికారులు పాల్గొన్నారు.



డీసీలు, ఏసీపీలతో సమావేశమైన జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖాడే

శాస్త్ర సాంకేతిక పరిశోధనల్లో ఐఐటీల ముందంజ

ఘనంగా హైదరాబాద్ ఐఐటీ వ్యవస్థాపక దినోత్సవం

పటాన్‌చెరు, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): శాస్త్ర సాంకేతిక పరిశోధనా పత్రాలను ప్రచురించడంలో మన దేశం ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక శాఖ సెక్రెటరీ ప్రొఫెసర్ అభయ్ కరాండికర్ అన్నారు. హైదరాబాద్ ఐఐటీ 16వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం సంగారెడ్డి జిల్లా కంది ఐఐటీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మట్లాడారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచ శ్రేణి నాణ్యమైన బోధన చేయడమే కాకుండా విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం పెంచడమే ఐఐటీల లక్ష్యమన్నారు. అద్భుతమైన సవాళ్లకు సమాధానాలు చెబుతున్న అంకుర (స్టార్టప్) పరిశోధనా సంస్థలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఐఐటీ హైదరాబాద్ బోర్డు చైర్మన్ బీవీ.మోహన్ రెడ్డి మాట్లాడుతూ కొత్త తరం ఐఐటీగా ఆదునిక శాస్త్ర సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనే పరిశోధనలను చేయడంలో ముందంజలో ఉన్నామన్నారు. ఐఐటీ హెచ్ డైరెక్టర్ డాక్టర్ బీఎస్.మూర్తి మాట్లాడుతూ ఐఐటీ హెచ్ కేవలం సాంకేతిక పట్టభద్రులను ఉత్పత్తి చేయమే కాకుండా పరిశోధకులను తయారు చేయడంపై దృష్టి కేంద్రీకరించామన్నారు. ఈ సందర్భంగా అకాడమిక్స్ డీన్ ప్రొఫెసర్ భరత్‌భూషన్‌పానిగ్రాహి, ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ వి.కాంచన, అడ్మిన్ డీన్ రంజిత్‌రామదురై, ఏసీఆర్ అడ్మిన్ డాక్టర్ ముద్రికాఖండేల్వాల్, ఎస్‌ఆర్‌సీ డీన్ ప్రొఫెసర్ చంద్రశేఖర్‌శర్మకు ఎక్సలెన్సీ అవార్డులను అందజేశారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ అభయ్ కరాండికర్



హరియాణా గవర్నర్ దత్తాత్రేయకు
వినతిపత్రం అందజేస్తున్న లష్కర్ సాధన సమితి సభ్యులు

గవర్నర్ దత్తాత్రేయను కలిసిన లష్కర్ సాధన సమితి

బౌద్ధనగర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌ను ప్రత్యేక జిల్లాగా ఏర్పాటుచేయాలని కోరుతూ గురువారం లష్కర్ సాధన సమితి సభ్యులు హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిశారు. లష్కర్ సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు రాంనగర్‌లోని ఆయన నివాసంలో దత్తాత్రేయను కలిసి వినతిపత్రం సమర్పించారు. సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన సరైనదేనని బండారు దత్తాత్రేయ తెలిపారని లష్కర్ సాధన సమితి సభ్యులు తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రధాన కార్యదర్శి సాదం బాలరాజ్‌యాదవ్, ఉపాధ్యక్షులు శైలేందర్, సభ్యులు అశోక్, కృష్ణసాగర్, సునీల్‌ముదిరాజ్, జగదీష్, జగ్గయ్య, తదితరులున్నారు.



ప్రధాన రోడ్డు పక్కన నిలిచిన మురుగు

వారాసిగూడలో మురుగు పరుగు

బౌద్ధనగర్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ, హరేరామ హరేకృష్ణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పేదల కోసం వారాసిగూడ-బౌద్ధనగర్ ప్రధానరహదారి పక్కన ఏర్పాటు చేసిన ఐదు రూపాయల భోజనం వద్ద మురుగు నీరు పారుతోంది. ప్రతిరోజు మధ్యాహ్నం ఐదురూపాయల భోజనం తినటానికి పేదలు వస్తుంటారు. మురుగు నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తోంది. ఇక్కడ భోజనం తినలేకపోతున్నారు. కొంతమంది ఇళ్ల యజమానులు ఉదయం పూట ఇంటి ముందు రోడ్లను కడగటంతో ఆనీరంతా ఇక్కడకు చేరుతుందని భోజనం చేసేవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు నిల్వ ఉండి మురికిగా మారుతోంది. ఈగలు దోమలు పెరుగుతున్నాయి. మురుగు నిల్వ ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

టెక్నాలజీపైనే దేశం మనుగడ

● మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



సమావేశంలో
మాట్లాడుతున్న ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): దేశం మనుగడ టెక్నాలజీపైనే ఆధారపడి ఉందని హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. తార్నాకలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)లో గురువారం సైన్స్ అండ్ కల్చరల్ ఫెస్టివల్ సంయుక్త-2024 జరిగింది. కార్యక్రమానికి మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువ పరిశోధకులు ప్రతి విషయాన్ని ఆలోచించి నేర్చు కోవాలన్నారు. లక్ష్యాలను చేరుకునే సమయంలో వైఫల్యాలు ఎదురైనప్పటికీ ప్రయత్నాలను వదులుకోవద్దన్నారు. హైదరాబాద్‌లో పబ్లిక్, ప్రైయివేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో మెట్రో నిర్మాణం చేస్తున్నప్పుడు తాము ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నామని, సున్నితమైన అంశాలపై జాగ్రత్తగా వ్యవహరించామని వివరించారు. పీపీపీ పద్ధతిలో ప్రాజెక్టు చేపడుతున్నప్పుడు చాలామంది నిపుణులు ఇది మూర్ఖపు ఆలోచన అని, జింక్‌డ్ ప్రాజెక్టుగా చెప్పారని, అయితే దీని విజయగాధను ఇటీవల ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ ప్రాక్టీషనర్ల ప్రయోజనం కోసం ఇటీవల కేస్‌స్టడీగా తన జర్నల్‌లో ప్రచురించిందని గుర్తుచేశారు. యువశాస్త్రవేత్తలు వినూత్నంగా ఆలోచించాలని, ఆత్మ విశ్వాసంతో ఉండాలని, దేశ పురోగతికి దోహదపడాలని సూచించారు. కార్యక్రమంలో ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అసోసియేట్ డైరెక్టర్, ప్రొఫెసర్ అజయ్‌ధర్, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రజాస్వామ్యంపై బీజేపీ దాడి: కాంగ్రెస్

హైదరాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): భారత ప్రజాస్వామ్యంపై బీజేపీ దాడులకు పాల్పడుతోందని మహిళా కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీని ఆర్థికంగా కుంగదీయడానికి ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. గురువారం గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదితిస్వప్న, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలు పుస్తకాల కవిత తదితరులు విలేకరులతో మాట్లాడారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రకు ప్రజల నుంచి వచ్చిన విశేషస్పందనను చూసి ఓర్వలేక బీజేపీ కుట్రలకు తెరలేపిందని మండిపడ్డారు. పార్టీకి ప్రజల నుంచి వచ్చిన విరాళాల ఖాతాను స్తంభింపజేస్తోన్నదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు డబ్బు, వనరుల కొరతను సృష్టించి కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేయకుండా బీజేపీ రచ్చ చేస్తున్నదని ఆరోపించారు. బీజేపీకి దమ్ముంటే ఎన్నికల్లో నిలబడి సత్తా చాటుకోవాలని, ఇలాంటి చౌకబారు వ్యవహారం చేయకూడదని హితవు పలికారు. బీజేపీ ఎన్ని అరాచకాలు సృష్టించినా కాంగ్రెస్ విజయం తథ్య మని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు. రానున్న లోకసభ ఎన్నికల్లో ప్రజలే బీజేపీకి బుద్ధి చెబుతారన్నారు. గాంధీభవన్ ఎదుట మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

వేధింపులపై నిర్భయంగా ఫిర్యాదు చేయండి

15 రోజుల్లో 121 మంది అదుపులోకి : డీసీపీ ఉషా విశ్వనాథ్

కొత్తపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): వేధింపులకు గురయ్యే మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ మహిళా రక్షణ విభాగం, షీటీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్ సూచించారు. గత నెల 16వ తేదీ నుంచి 29వ తేదీ వరకు అందిన 130 ఫిర్యాదుల ఆధారంగా రాచకొండ పరిధిలోని ఆయా షీటీమ్స్ రంగంలోకి దిగి 121 మంది ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నాయన్నారు. ఎల్‌బీనగర్ సీపీ క్యాంపు కార్యాలయం వద్ద షీటీమ్స్ కార్యాలయంలో గురువారం ఆకతాయిలకు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో నిపుణులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఏసీపీ వెంకటేశం, అడ్మిన్ ఎస్‌ఐ రాజు, కౌన్సెలింగ్ నిపుణులు నిందితులతో, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆకతాయిల్లో 64 మంది మేజర్లు, 57 మంది మైనర్లు ఉన్నట్లు తెలిపారు. నిందితులపై 4 క్రిమినల్ కేసులు, 63 పెట్టీ కేసులు, 55 కౌన్సెలింగ్ కేసులు నమోదయ్యాయని వివరించారు. బాధిత మహిళలకు మేమున్నామన్న భరోసానిస్తున్న షీటీమ్స్‌ను రాచకొండ సీపీ తరుణ్‌జోషి అభినందించారు.

మెట్రోరైళ్లలో డెకాయ్ ఆపరేషన్స్

రాచకొండ షీటీంలు మెట్రోరైళ్లలో డెకాయ్ ఆపరేషన్ ద్వారా ఏడుగురు ఆకతాయిలను పట్టుకుని, ఫైన్ కట్టించారు. అలాగే, యంజాల్‌లో ఉండే గృహిణితో స్నేహంగా ఉంటూ భర్త ఇంట్లో లేని సమయంలో అసభ్యకరంగా ప్రవర్తించాడో వ్యక్తి. అతడి బెదిరింపులు తట్టుకోలేక బాధితురాలు ఇబ్రహీంపట్నం షీ టీంస్‌ను ఆశ్రయించింది. షీటీమ్స్ రంగంలోకి దిగి నిందితుడిని ఆదిభట్ల పోలీసులకు అప్పగించగా జైలు శిక్ష పడింది.

ఈ నంబర్లకు కాల్ చేయండి..

బాధిత మహిళలు 87126 62111 (షీటీమ్ వాట్సాప్) నంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. 87126 62598 (భువనగిరి), 87126 62599 (చౌటుప్పల్), 87126 62600 (ఇబ్రహీంపట్నం), 87126 62601 (కుషాయిగుడ) 87126 62602 (ఎల్‌బీ నగర్), 87126 62603 (మల్కాజిగిరి), 87126 62604 (వనస్థలిపురం) నంబర్ల ద్వారా షీటీమ్స్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

\- టి.ఉషావిశ్వనాథ్, డీసీపీ, రాచకొండ విమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్